**పత్రికా ప్రకటన**

**దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తుదారుల**

**తప్పుల సవరణకు మరొక అవకాశం**

జిల్లాలోని వివిధ విభిన్న ప్రతిభావంతులైన నిరుద్యోగులు బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామక ప్రక్రియ 2020-21 సంవత్సరము లో భాగంగా తేది 08.03.2021 నుండి తేది 22.03.2021వరకు వివిధ ఉద్యోగముల కొరకు ఆన్లైన్ నందు దరఖాస్తు సమర్పించు ప్రక్రియలో భాగంగా తప్పులు దొర్లిన అభ్యర్ధుల విన్నపము మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, ప్రకాశం జిల్లా వారు తేది 16.04.2021 ఉదయం 09.00 గంటల నుండి తేది 18.04.2021 అర్ధరాత్రి 12.00 గంటల వరకు తప్పులు సరిదిద్దుకొని మరియొకసారి సమర్పించుటకు అనుమతి మంజూరు చేసియున్నారు, కనుక ఆన్ లైన్ నందు దరఖాస్తును తప్పుగా సమర్పించిన దివ్యాంగులు మాత్రమే ఈ అవకాశమును ఉపయోగించుకొన వలెను. **గమనిక:-** తప్పులు సరిదిద్దుకొను అభ్యర్ధులు ఖచ్చితముగా గతములో దరఖాస్తు చేసినప్పుడు రిజిస్టర్ చేసిన మొబైల్ నెంబర్ మరియు వారి రిజిస్టర్ మెయిల్ మరియు గతంలో వారు దరఖాస్తు చేసికొన్న దరఖాస్తు ను వారి దగ్గర ఉంచుకొనవలెను. ఆ మొబైల్ నెంబర్ కు మరియు వారి రిజిస్టర్ మెయిల్ కు వచ్చు OTP ఎంటర్ చేసినప్పుడు మాత్రమే అభ్యర్ధి వారి తప్పును సరిదిద్దుకొను అవకాశము కలదు.

ఈ దరఖాస్తు సవరణ ప్రక్రియ కేవలము ఆన్ లైన్ నందు దరఖాస్తును తప్పుగా సమర్పించిన అభ్యర్ధులకు మాత్రమేనని గమనించగలరు. ఇంతకు ముందు దరఖాస్తు చేసి మరియు ఇప్పుడు తప్పులు సవరించిన అభ్యర్ధులు ఖచ్చితముగా దరఖాస్తు హార్డ్ కాపీలను కార్యాలయ పనివేళల యందు సమర్పించవలెను.

15/4/2021

సహాయ సంచాలకులు
విభిన్న ప్రతిబావంతులు మరియు
వయో వృద్దుల సంక్షేమ శాఖ
ప్రకాశం జిల్లా, ఒంగోలు

15/4/21